పోస్టల్ బ్యాలెట్‌కు అనూహ్య స్పందన


బీటీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేందుకు బారులు తీరిన ఉద్యోగులు


అంగళ్లు జెడ్పీహైస్కూల్లో..

- బీటీ కళాశాలలో టీడీపీ నాయకుల హడావిడి
- నిబంధనలు అతిక్రమించినా పట్టించుకోని పోలీసులు, ఎన్నికల అధికారులు

మదనపల్లె : రాజంపేట పార్లమెంటరీ, మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ప్రారంభమైంది. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే వారి కోసం పట్టణంలోని బీటీ కళాశాలలో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేశారు. ఆర్వో హరిప్రసాద్ ఆదేశాల మేరకు... ఏఆర్వో, తహసీల్దార్ రమాదేవి పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సాయంత్రం 5 గంటలవరకు జరిగింది. ఓటుహక్కు వినియోగానికి సంబంధించి 10 కౌంటర్లను ఏర్పాటుచేశారు. 1,906 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్వో హరిప్రసాద్ మాట్లాడుతూ.. పోస్టల్‌బ్యాలెట్ విధానంలో మొదటిరోజు 72.25 శాతం పోలింగ్ నమోదైందన్నారు. సోమవారం అత్యవసర సేవలకు సంబంధించిన ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు.

పోలింగ్ కేంద్రం వద్ద టీడీపీ నాయకుల హడావిడి

పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం నిర్వహించరాదనే నిబంధనను టీడీపీ నాయకులు తుంగలో తొక్కారు. 100 మీటర్ల బార్డర్‌ను దాటి యథేచ్ఛగా పోలింగ్ కేంద్రంలో ఓటర్ వెరిఫికేషన్ కౌంటర్ వరకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా, అయితే ఏకంగా దాదాపు గంటసేపు అక్కడే ఉండి ఓటు హక్కు వినియోగించుకునేందుకు వెళుతున్న ఓటర్లను నిలిపి మరీ తనకే ఓటువేయాల్సిందిగా కోరారు. పోలీసులు, ఎన్నికల అధికారులు ఇవేమీ పట్టనట్లు వ్యవహరించారు. టీడీపీ నాయకులు పోలింగ్ కేంద్రం వెలుపల ఉద్యోగులను ప్రలోభపెట్టేందుకు ఒకో ఓటుకు రూ.2,000 వరకు డబ్బులు పంచినట్లు తెలిసింది.

పోస్టల్ బ్యాలెట్‌కు బారులు

కురబలకోట : తంబళ్లపల్లె నియోజక వర్గానికి సంబంధించి అంగళ్లు జెడ్పీ హైస్కూల్‌లో ఆదివారం నుంచి ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్‌కు బారులు తీరారు. వివిధ శాఖల ఉద్యోగులు ఉత్సాహంగా తరలి వచ్చారు. నియోజక వర్గంలో 1504 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు నమోదు చేసుకున్నారు. తొలి రోజు 998 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఈఆర్‌ఓ రాఘవేంద్ర తెలిపారు.

Format C-1

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011(Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : **P.DWARAKANATHA REDDY S/o.Late P.LAKSHMANA REDDY @P.LAKSHMU REDDY, D.No. 1-97,Yerrathivaripalli (village),Sadum-517123**

Name of political party: **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY-2024**

*Name of Constituency: **162-THAMBALLAPALLE ASSEMBLY CONSTITUENCY**

I, **P.DWARAKANATHA REDDY** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending criminal cases

Sl. No	Name of Court	Case No. and dated	Status of case(s)	Section(s) of Acts No and brief description of offence(s)
1.	Addl Judicial Magistrate of Court, Punganur	**C.C.No. 290/ 2018**	**Pending**	**SECTION 147,148,153A,354 AND 353 First Class 149 IPC on 14.08.2018,11 am at** Suraiahgaripalle, H/O.Somala mandal.The Accused an formed them selves were into unlawful assembly with a common object and armed with deadly weapons like stones & sticks and beat K.Sreenivasulu Naidu with stones and Prasad caught hold of tuft of madhulatha and attacked munichandra iah and others and pushed police personal with out carring their words hence the offence.
2.	Senior Civil judge piler	**SC NO. 324/2017**	**Pending**	**147,148,324,427,506 and 307149 IPC. On 27.08.2013 at about 6 PM at** near Vinayaka Public School, Sodam village and Mandal.The accused were criminally assault ed on the complainant and his followers with rods, sticks and stones etc.,and caused bleeding injury on his left hand with intent to kill him and car also damaged glass of com plainant's due to **Political rivalry**

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s)& punishment imposed	Maximum Punishment Imposed
	NIL	NIL	NIL

P.DWARAKANATHA REDDY S/o. P.Lakshmu Reddy
D.No. 1-97,Yerrathivaripalle, Sodum - 517123, ✆ 94910 30131

నాయకుడిగా కాదు సేవకుడిగా పని చేస్తా

- ఎన్ని కూటములొచ్చినా మళ్లీ జగనన్నదే విజయం
- ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి


కందుకూరులో వ్యాససముద్రం కుటుంబీకులతో పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

పెద్దతిప్పసముద్రం : నియోజకవర్గ ప్రజలకు నాయకుడిగా కాకుండా సేవకుడిగా పని చేస్తానని తంబళ్ళపల్లి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. ఆదివారం ఆయన మండలంలోని మల్లెల, కందుకూరు ,కమ్మచెరువు, మద్దయ్యగారిపల్లి, కొండయ్యగారిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో ఎన్ని పార్టీలు జత కట్టినా సీఎంగా వైఎస్ జగనన్న మళ్లీ విజయఢంకా మోగించి ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం పలికారు. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు కూటమి కట్టారని ఆరోపించారు. ఎలాగైనా ఈసారి అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో చంద్రబాబు బూటకపు హామీలతో మరోసారి నిరుద్యోగులను వంచించే ప్రయత్నాలు చేస్తున్న వారికి ఓటు బ్యాంకుతో బుద్ధి చెప్పాలన్నారు. మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలని, తనతో పాటు ఎంపీగా పోటీ చేస్తున్న పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం కందుకూరులో చాకలి వీధిలో 12 కుటుంబాలకు చెందిన 30 మంది వ్యాససముద్రం కుటుంబీకులు, కమ్మచెరువులో మంగల రామప్ప, ప్యాయల రామప్ప, మూర్తి, గుడిబండ రామక్రిష్ణ, వ్యాపారం శంకర్, టైలర్ హరి, రాజశేఖర్‌రెడ్డి, కొండయ్యగారిపల్లిలో మాజీ సర్పంచ్ చంద్రారెడ్డిలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరారు. ద్వారకనాథ్‌రెడ్డి వారిని సాదరంగా ఆహ్వానించి వైఎస్సార్‌సీపీ కండువాలు వేశారు. ఆయన వెంట ప్రజా ప్రతినిధులు, ఆయా గ్రామాల నాయకులు మహమూద్, శివన్న, కొండా సిద్దార్థ, గణపతిరెడ్డి, డ్రిప్ రమణ, పప్పు రాజారెడ్డి, శోభా, శంకర్, సుబ్బరాం, రియాసత్ అలీఖాన్, అనిత, వెంకట్, ఏకేఆర్, చెన్నకేశవరెడ్డి, చెట్ల వెంకట్‌రెడ్డి, నరసమ్మ, వెంకటసుబ్బారెడ్డి, బోర్‌వెల్ నారాయణరెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, శివారెడ్డి, రహ్మతుల్లా, కేశవ్, వెంకటేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు,హిద్దీ, సుబ్బిరెడ్డి, తమక శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని భారీ మెజారిటీతో గెలిపించండి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పెద్దిరెడ్డి కవితమ్మ

తంబళ్లపల్లె : సార్వత్రిక ఎన్నికల్లో నియోజకవర్గ అభివృద్ధి, బావితరాల భవిష్యత్తుకోసం వైఎస్సార్‌సీపీని అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సతీమణి కవితమ్మ కోరారు. ఎద్దుల వారిపల్లె, రేణుమాకులపల్లె పంచాయతీలో సర్పంచులు రెడ్డినారాయణ, మహ్మద్‌అలీ, ఎంపీటీసీ సభ్యులు మహేష్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరిస్తూ సంక్షేమ పథకాలు జరిగిన అభివృద్ధి వివరించారు. రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా ద్వారకనాథరెడ్డిలకు ఫ్యాను గుర్తులపై ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచు జ్యోతి, నాయకులు రవిశంకర్‌రెడ్డి, రెడ్డెప్పరెడ్డి, నరసింహారెడ్డి, యుగంధర్, కరీముల్లా, పూజారి శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుండ్లపల్లెలో ప్రచారం :

గుండ్లపల్లె పంచాయతీలో ఆదివారం సర్పంచ్ మౌలాలి, ఎంపీటీ సభ్యురాలు కళావతిల ఆధ్వర్యంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయమ్మ, మల్లయ్యకొండ చైర్మన్ మల్‌రెడ్డి, ఆర్‌బీకే చైర్మన్ రెడ్డిమల్‌రెడ్డి, నాయకులు శేఖర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఎరుకులరెడ్డి, రామూర్తి, సలీమ్, వైస్ ఎంపీపీ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

వెలిగల్లులో ఇంటింటా ప్రచారం

పెద్దమండ్యం : మండలంలోని వెలిగల్లులో తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి సతీమణి పెద్దిరెడ్డి కవితమ్మ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామ పరిధిలోని నడింబురుజు, పడమటి హరిజనవాడ, కుడుములవారిపల్లె, కాయలపల్లె, పాపదాతగారిపల్లెల నుంచి మహిళలు ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. రాజంపేట ఎంపిగా పెద్దిరెడ్డి మిధున్‌రెడ్డిని, తంబళ్లపల్లె ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిలను మరోసారి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, జడ్పీటీసీ పీరమ్మ, గ్రామ సర్పంచ్ చిట్టిమాని సరస్వతి, మాజీ జడ్పీటీసీ గుర్రం రమేష్, మాజీ ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ చాంద్‌బాషా, జెసివి కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, నాయకులు రవి, వేమల విజయభాస్కర, కొంకల శ్రీనివాసులురెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, నడింబురుజు శ్రీనివాసులురెడ్డి, మధుసూధన్ రెడ్డి, ఆనందరెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధికి పట్టం కట్టండి


రామసముద్రంలో ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్

రామసముద్రం : ముఖ్యమంత్రి జగనన్న పేద ప్రజల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ఆదుకోవడం జరిగిందని రాబోయే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ కోరారు. ఆదివారం మాలేనత్తం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఆయనకు మహిళలు , కార్యకర్తలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పదవికాంక్షతో ప్రజలను నమ్మించేందుకు తప్పుడు హామీలు ఇచ్చే చంద్రబాబుని ఓటు అనే ఆయుధంతో తిప్పికొట్టాలన్నారు. జగనన్న ఇచ్చిన హామీకంటే మరిన్ని పథకాలు ప్రవేశపెట్టిన జగనన్నను మరోసారి ఆదరించాలని అభ్యర్థించారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను, ఎంపీ అభ్యర్థిగా పెద్దిరెడ్డి వెంకటమిధున్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేశారు. నిస్సార్ అహమ్మద్ కుమ్మరిపని చేస్తూ, మేకపిల్లలను భుజాన పెట్టుకుని ఓట్లు అభ్యర్థించడం అందరిని ఆకట్టుకుమది. కార్యక్రమంలో జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు కొండూరు కృష్ణారెడ్డి, కన్వీనర్ నంద, గెవన్న, నాగరాజారెడ్డి, హరినాయుడు, రామచంద్రరాజు, సుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఉదయ్‌శంకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించండి

ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్

మదనపల్లె : మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆదరించాలని, గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పాలనతో ప్రజల జీవనప్రమాణాలు మెరుగుపరిచిన సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పోతబోలు పంచాయతీ శానిటోరియం లోకల్ అథారిటీ, తురకపల్లె తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి జగనన్న ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుపై తమ రెండు ఓట్లను రాజంపేట ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్‌కు వేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా నిసార్‌అహ్మద్ మాట్లాడుతూ..2014 ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలోని ఏ ఒక్కహామీని చంద్రబాబు నెరవేర్చలేదని గుర్తుచేశారు. చంద్రబాబు పాలనలో వరుణుడు సైతం ముఖం చాటేస్తాడన్నారు. కరువు, చంద్రబాబు రెండూ కవలపిల్లలన్నారు. 2024 ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి, అధికారంలోకి రావాలనే దురాశతో అలవిగాని హామీలను సూపర్‌సిక్స్ పేరుతో ప్రజల ముందుకు వచ్చి మరోసారి మోసగించేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. వైఎస్సార్ సీపీ పాలనలో అమలైన సంక్షేమం , జరిగిన అభివృద్ధి ... అలాగే కొనసాగాలంటే ప్రజలందరూ వైఎస్సార్ సీపీని ఆశీర్వదించాలన్నారు. కార్యక్రమంలో పోతబోలు సర్పంచ్ ఈశ్వరయ్య, జేసీఎస్ కన్వీనర్ పోతబోలునాగరాజ, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల భారత పుస్తకావిష్కరణ


'ఎన్నికల భారతం' పుస్తకావిష్కరణ చేస్తున్న అభ్యుదయ రచయితలు

మదనపల్లె సిటీ : స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో ఆదివారం అభ్యుదయ రచయితల సంఘం ప్రచురించిన 'ఎన్నికల భారతం' పుస్తకావిష్కరణ జరిగింది. జిల్లా అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు పోతబోలు రెడ్డప్ప అధ్యక్షతన, ప్రముఖ నవలా రచయిత టీఎస్ఏ కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా పుస్తకావిష్కరణ సభ నిర్వహించారు. పోతబోలు రెడ్డప్ప మాట్లాడుతూ పుస్తకం ముందుమాటలో పేర్కొన్నట్లు ప్రజా రచయితలు తన గ్రామం, ప్రాంతం, రాష్ట్రం, దేశం, ప్రపంచంలో జరిగే సంఘటనలకు స్పందిస్తూ పాలకపక్ష దురాగతాలను, ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ అక్షరాగ్ని కురిపించారన్నారు. ప్రముఖ నవలా రచయిత టీఎస్ఎ క్రిష్ణమూర్తి మాట్లాడుతూ అభ్యుదయ రచయితల సంఘం 1982లో అరాజకీయం, 2021లో హలంతో కవనం, 2024లో మణిపూరు మంటలు కవితాతల సంకలనాలు తీసుకురావడం జరిగిందన్నారు. ఇప్పుడు సందర్భోచితంగా ఎన్ని కల భారతం అన్న సంకలనం తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో ప్రత్యేకించి ఓటరు చైతన్యమే ధ్యేయంగా కవిత్వం వచ్చిందన్నారు. కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కవితశ్రీ, కార్యవర్గసభ్యులు మోహన్‌వల్లి, ఉమాదేవి, అధ్యాపకులు మోహన్‌బాబు, ప్రజా చైతన్య ప్రవంతి అధ్యక్షులు గొల్లపూడి తిరుపతిరావు, శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు.

ఓటరు స్లిప్పులు పంపిణీ

మదనపల్లె సిటీ : ఓటర్లకు పోలింగ్ కేంద్రాల స్లిప్పులు బీఎల్‌ఓలు పంపిణీ చేస్తున్నారు. మదనపల్లె మున్సిపాలిటీలో ఆయా వార్డుల్లో ఓటరు స్లిప్పులను స్వయంగా అందజేస్తున్నారు. ఓటర్లు వారి పోలింగ్ కేంద్రం, ఇతర వివరాలను అందులో పొందుపరిచారు. ఈ స్లిప్పులు తీసుకుని వెళ్లి ఓటర్లు ఓటు వేయవచ్చు.

వేసవి క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

మదనపల్లె సిటీ : జిల్లాలో ఈనెల 15 నుంచి వేసవి క్రీడా శిబిరాలు ప్రారంభించనున్నట్లు డీఎస్‌డీఓ గౌస్‌బాషా తెలిపారు. వేసవి సెలవుల్లో క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరాలను ప్రముఖ క్రీడా కోచ్‌ల ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. త్వరలో ఏ ప్రాంతంలో ఏ క్రీడల శిబిరాలు జరిగే విషయాలు తెలియజేస్తామన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి తీవ్ర గాయాలు

మదనపల్లె : వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురు వ్యక్తులు తీవ్రంగా గాయపడి స్థానిక ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మదనపల్లె పట్టణం సొసైటీ కాలనీలో నివాసం ఉన్న రామకృష్ణ(46), అంగళ్లు సమీపంలోని ఇంజనీరింగ్ కాలేజీలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం స్వగ్రామమైన గాలివీడు మండలం అరవీడుకు వెళ్లేందుకు ద్విచక్ర వాహనంలో భార్య సునీత (38)తో కలిసి బయలుదేరాడు. మార్గమధ్యంలోని అమ్మ చెరువు మిట్ట వద్ద ఎదురుగా వచ్చిన కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు బాధితులను ప్రభుత్వ జిల్లా ఆస్పత్రికి తరలించారు. అలాగే రామారావు కాలనీలో నివాసం ఉంటున్న కృష్ణమూర్తి కుమారుడు ఎస్. శివ (30) లారీ డ్రైవర్ గా పని చేస్తూ జీవిస్తున్నాడు. ఆదివారం పుంగనూరు సమీపంలోని రాంపల్లి లోని బంధువుల ఇంటికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంలో బయలుదేరాడు. గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో శివ తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు 108 వాహనంలో మదనపల్లి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. సంబంధిత పోలీసులు కేసులు విచారణ చేస్తున్నారు.

దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర


మాట్లాడుతున్న సహస్ర సీమాబల్ కమాండర్ ఇన్స్‌పెక్టర్ లోకేష్‌కుమార్

మదనపల్లె సిటీ : దేశాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని సహస్ర సీమాబల్ కమాండర్ ఇన్స్‌పెక్టర్ లోకేష్‌కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు. దేశ జనాభాలో యువత ప్రధాన సహకారి కాబట్టి వారి సాధికారిక మార్పుని కలిగిస్తుందన్నారు. యువత దేశానికి ఉపయోగపడే సరికొత్త ఆలోచనలు, నైపుణ్యాలతో నిండి ఉందన్నారు. దేశానికి వెన్నుముకలాంటి వారిని యువత సక్రమమైన మార్గంలో నడిస్తే దేశానికి మేలు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపాల్ సతీష్ బాబు, సెకండ్ ఇన్ కామండెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్ అనిల్‌కుమార్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

అంగళ్లులో ట్రాఫిక్‌ను నియంత్రించిన కొత్త బైపాస్

కురబలకోట: కురబలకోట మండలంలో తొలిసారిగా అదివారం కొత్త బైపాస్ రోడ్డుపై వాహనాలు తాత్కాలికంగా రాకపోకలు సాగించాయి. అంగళ్లు కూడలిలో సాయంత్రం చంద్రబాబు ప్రజా గళం సభ నిర్వహించారు. పోలీసులు ముందుగానే ట్రాఫిక్‌ను బైపాస్‌పై మళ్లించారు. కొంత సేపు ట్రాఫిక్‌కు అంతరాయం కల్గినా బైపాస్‌పై యథావిధిగా వాహనాలు రాకపోకలు సాగించాయి. దీంతో పోలీసులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. సాధారణంగా ఇన్నేళ్లుగా అంగళ్లులో సభలు, సమావేశాలు నిర్వహిస్తే ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఏర్పడేది. నాలుగు రోడ్ల పొడవునా వాహనాలు బారులు తీరి ఆగిపోయేవి. అంగళ్లు నాలుగు రోడ్ల కూడలి కావడం అదీ.. హైవే కావడం వల్ల వాహనాల రద్దీ నిరంతరం ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎంపీ మిధున్ రెడ్డి సహకారం, ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి సూచనతో అంగళ్లుకు హైవే విస్తరణలో భాగంగా బైపాస్ రోడ్డును మంజూరు చేయించారు. అంగళ్లులోని కడప మార్గం నుండి కనసానివారిపల్లె మీదుగా విశ్వం కళాశాల ముందు వరకు బైపాస్ రోడ్డు వేశారు. ఇంకా రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

